# నారీ నారీ నడుమ

## శ్రీమతి లక్ష్మి రంగరాజన్

**గంట ఆరు కొట్టింది. స్టాఫ్ అంతా సర్దుకుని బయలుదేరసాగారు. మురారికి మాత్రం ఇంటికి వెళ్ల బుద్ధి కాలేదు. ఇంటికి వెళ్తే ఏ సమస్య ఎదురవుతుందోనన్న భయం. ఓ ప్రక్క భార్య, ఓ ప్రక్క అమ్మ. ఇద్దరి మధ్యా సతమతమై పోతున్నాడు. ఎవరివైపు మాట్లాడినా కష్టమే. మౌనంగా ఉంటే మరీ కష్టం. ఏం చేసేది. పాపం భార్గవి కూడా తనలాగే అలసిపోయి ఆఫీసు నుంచి వస్తుంది. కాకపోతే ఓ గంట ముందు. పాపం అమ్మ ఒక్కతే రోజంతా ఇంట్లో ఉండి అన్ని పనులు చేయడంతో పాటు రెండేళ్ల బాబుని చూసుకోవాలి. బలహీనతో, చేతకాని తనమో విసుగంతా భార్గవి మీద చూపిస్తుంది.**

వచ్చీరాగానే ఏదో ఒకటి అంటే, భార్గవికి విసుగ్గా ఉండదా! 'కాస్త మెల్లగా చెబితేనేం' అంటే అమ్మకి కోపం. "మీ నాన్న పోయాక నేను కానిదాన్నయి పోయానురా" అంటూ ఏడుపులు. భార్గవికి కొంచెం కోపం ఎక్కువే. ఓపిక తక్కువ. మాటకు మాట అంటూ చిన్న విషయాన్ని పెద్దది చేస్తుంది. అసలు ఉద్యోగం చేయాల్సిన అవసరం లేదు. ఇంట్లో రోజంతా ఉంటే పిల్లి ఎలుకలా కీచులాడుకోరూ. అందుకే ఉద్యోగానికి వెళ్లడం అయ్యింది. కొంతవరకు సర్దుకోవచ్చుగా మరి. ఈ రోజు ఏ సమస్యో ఏమో మరి!

☆ ☆ ☆

ఇంట్లోకి అడుగు పెట్టగానే "ఒరేయ్ మురారీ, సీత కూతురు పెద్దమనిషైందట. ఫోను చేసి చెప్పింది. నన్ను రమ్మందిరా ఎపుడు వెళ్లమంటావు". మురారి తల్లి లలిత అనగానే "ఈ రోజుల్లో ఇదొక వేడుకా! వింతగా ఉంది సుమా. అయినా మీ అక్క దీనికి కూడా ఫోను చేసి చెప్పడం బాగా లేదు. ఇంత చిన్న విషయానికి పనిగట్టుకు ఢిల్లీ వెళ్లాలా" భార్గవి అందుకుంది.

"అదేంట్రా నీ భార్య అలా అంటుంది. రోజులు మారినా, కొన్ని తతంగాలు, వేడుకలు చేయాల్సిందే మరి, ఏం మాట్లాడవేరా".

"అబ్బ ఉండవే ఆలోచిద్దాం" బూట్లు విప్పుకుంటూ విసుగ్గా అన్నాడు మురారి.

"ఆలోచించడానికేం ఉందిరా. రేపు బయలుదేరితేగాని వెళ్లలేను మరి"

"టికెట్టు దొరకవద్దా, లేడికి లేచిందే పరుగులా అంటే ఎలా? ఇంత ఖర్చు పెట్టుకుని వెళ్లడానికి బదులు, ఆ డబ్బు మొత్తం మని యార్డరు చేస్తే బాగుంటుంది" భార్గవి అనగానే

"ఒక్కగానొక్క మనవరాలు, వెళ్లకపోతే ఎలా. ఒరేయ్ మురారి పట్టులంగా, వోణీ, జాకెట్టు మన తాహతుకు తగ్గట్లు బంగారు చెయిన్ లేదా బ్రేస్‌లెట్ కొని తీసుకువెళ్ళాలని అనుకుంటున్నాను, సరేనా"

అమ్మ అనగానే

"ఈ రోజుల్లో పట్టులంగాలెవరు వేసుకుంటారు. పైగా వాళ్లు ఢిల్లీవాసులు. ఏమిటో మీ ఛాదస్తం కాకపోతే" భార్గవి అంది.

"ముందు మీ వాదన మాని, నా మొహాన కాస్త కాఫీనీళ్లు పోస్తారా" మురారి కాస్త కోపంగా అనగానే.

"మరిచేపోయానురా. ఉండు ఇద్దరికీ కాఫీ తెస్తాను" లేచింది మురారి అమ్మ లలిత.


"మీరేం కలపొద్దు. నేనే వెళ్లి అందరికీ తెస్తాను. మీ కొడుకుతో మాట్లాడుకోండి" విసురుగా లోపలికెళ్లింది భార్గవి.

"అమ్మా నువ్వు ఢిల్లీకి వెళ్లాలి అంతేగా, రేపు ఆఫీసునుంచి ట్రావెల్స్ ద్వారా టికెట్‌కి ఏర్పాటు చేస్తాను. డబ్బిస్తాను. కావలసింది, భార్గవితో వెళ్లి కొనుక్కో సరేనా" మురారి అనగానే హమ్మయ్య అని నిట్టూర్చింది లలిత.

"సరే మీ అమ్మ అడగ్గానే ఒప్పేసుకున్నారే, అయినా ఇలా చిన్న చిన్న ఫంక్షన్‌కి వెళ్లే తీరాలా, ఇంత డబ్బు ఖర్చు పెట్టుకొని."

భాగీ అమ్మ మనసులో ఉన్నది చెప్పేసింది. ఈ వయసులో ఆవిడని బాధపెట్టి మనమేం సాధిస్తాము. పోనీలే పాపం, ఎంతయినా అమ్మ అన్నట్లు ఒక్కగానొక్క మనవరాలు, మనల్ని కూడ రమ్మని యిందాక ఫోను చేసింది కూడ, అమ్మని పంపిస్తానని చెప్పేసాను. నువ్వూ విన్నావుగా, మాట్లాడావుగా, రేపు అమ్మని తీసుకు వెళ్లి కావలసింది కొనివ్వు".

"అలా అమ్మ అడగ్గానే, అక్క ఫోను






చేయగానే అన్ని చేసేస్తారు, చాలా బాగుం దండీ, మధ్యలో నా మాటకు విలువేం ఉంది. ఎంతైనా అమ్మ, అమ్మే, భార్య భార్యే" మూతి ముడిచింది భార్గవి.

"అమ్మ నన్నేగా అడిగింది, ఇందులో నీకేం బాధ. అమ్మ వెళితే బాబుని చూసుకోవడం కష్టమని ఆలోచిస్తున్నావా"

"నాకాకష్టమేమీ లేదు లెండి. బాబుని అమ్మ వాళ్ల ఇంట్లో వదిలెయ్యగలను, అయినా, మీ డబ్బు, మీ ఇష్టం" కోపంగా ముసుగుతన్ని అటు తిరిగి పడుకుంది భార్గవి.

అటు అమ్మేమో వెళ్లాలని పట్టు, పైగా అక్కయ్య ఫోను, భార్గవి అన్న దాంట్లో న్యాయం లేకపోలేదు. అమ్మ వినదుగా, ఇద్దరి మధ్యా నలిగిపోయేది నేనే సుమా" భగవంతుడా అనుకుంటూ, ప్రక్కన పడుకున్న బాబు మీద చేయి వేసి కళ్లు మూసుకు పడుకున్నాడు మురారి.

* * *

లలిత అనుకున్నట్లు ఢిల్లీ బయలుదేరి వెళ్లిపోయింది. ఉదయం బాబుని పుట్టింట్లో వదిలి ఆఫీసుకి వెళ్లిపోయింది భార్గవి.

సాయంత్రం ఇంటికి వచ్చిన మురారి ఇల్లు తాళం వేసి ఉండడం చూసి, 'భాగీ ఇంకా రాలేదా వస్తూ బాబుని తీసుకు రావాలిగా, లేట్ అయ్యిందేమో' తన దగ్గరున్న తాళం చెవితో తాళం వేసి లోపలికి వెళ్ళి సోఫాలో వాలగానే భార్గవి బాబుతో వచ్చేసింది.

"వచ్చేసారా! ఈ రోజు గంట పర్మిషన్ అడిగి, అమ్మ వాళ్లింటికి వెళ్లిపోయాను. అక్కడే టిఫిన్ చేసి, మీకు తీసుకు వచ్చాను".

"భార్గవీ అంటున్నానని బాధపడకు. ఆ రోజు అమ్మ బంధువుల ఇంట్లో పేరంటానికి వెళ్లాలి త్వరగా రా అంటే కుదరదని బల్ల గుద్దినట్లు చెప్పావు, ఇపుడేమో నీకు కావాలంటే పర్మిషన్",

"యిది మరీ బాగుందండీ, మన బాబు కోసం వెళ్లాను తప్పా".

"నీతో వాదనకి దిగే ఓపిక నాకు లేదు. ముందు కాఫీ కలుపు".

వంటింట్లోకి వెళ్లి చూస్తే కాచిన పాలు లేవు డికాక్షన్ లేవు.

"ఏమండీ, ప్లీజ్ పాలు కాచి, డికాక్షన్ వేసి కాఫీ కలిపే ఓపిక లేదు. ఈ రోజుకి కాస్త అడ్జస్టు అవ్వండి. జ్యూస్ కలిపి ఇస్తాను తాగండి" అంటూ గబగబ జ్యూస్ కలిపి తెచ్చి ఇచ్చింది భార్గవి.

"ఇదే అమ్మ ఉంటే పాలు, డికాక్షన్ రెడీగా ఉండేవి" అంటూ జ్యూస్ అయిష్టంగా తాగాడు మురారి.

"అవును, కాదనలేదే, ఎంతైనా మీకు మీ అమ్మ ఎక్కువ, ఏదో కాస్త అడ్జస్టు అవ్వమంటే" సనుగుతూ భార్గవి అనగానే

"ప్రతిదానికి తప్పుపడితే ఎలా?",

ఉదయం అయిదు గంటలకి లేచి అన్నీ చేసుకుని వెళ్లడానికి కాస్త కష్టంగానే ఉంది. అయినా పైకి చూపక తంటాలు పడసాగింది. అత్తగారు నెలదాక రారు. ఈ నెలకోసం ఆయా ఎందుకని బాబుని అమ్మ దగ్గర వదిలి వెళ్తోంది. పనిమనిషి ఒకపూటే వస్తోంది. అత్తయ్య ఉంటే రెండు పూట్ల వచ్చి పనంతా చేసి వెళ్లిపోయేది. ఇపుడేమో, రాత్రిళ్లు చేసే సగం పని తనే చేయాల్సివస్తోంది. శని ఆదివారాలు మాత్రమే ఇల్లు చిమ్మి, తుడుస్తోంది పని మనిషి. అత్తయ్య ఉంటే ఇల్లు ఇలా ఉండేదా, విసుక్కుంటూ, తిట్టుకుంటూ అయినా చేతనయిన పనులు చేసి సహాయంగా ఉండేది.

పోయిన ఆదివారం "భాగీ! ఉన్నమాట చెప్పనా, ఈ పిల్లలతో వేగలేకపోతున్నానే. అందులోనూ నీ కొడుకు అన్నిటికీ మారాం చేస్తాడు. నా మనవరాలు, మనవడు, తక్కువ తిన్నారా, తలా ఒక ప్రక్క నన్ను పీక్కు తింటు న్నారనుకో. రోజు వీళ్ల మధ్య కీచులాటలు, ఒకరికొకరు కొట్టుకోవడం, ప్రతిదానికీ ఏడవడం, పాప పెద్దదయినా, అదీ చిన్నదేగా, నీ కొడుకు అటు ఇటు కదలనివ్వడే. అసలు నిద్ర లేదా వాడికి, ఎంత సేపు ఆటలు, చిరుతిళ్లు తినడం. మీ అత్తగారు ఎలా చూసుకుంటుందో ఏమో. నా వల్ల కావడంలేదు బాబు" అమ్మ తన బాధనంతా వెళ్లగక్కింది. పైగా మూడేళ్లు కావస్తోందిగా, దగ్గర్లో ప్రీస్కూల్లో వేయి, అపుడే ఈ అల్లరి మారాం తగ్గుతుంది" అని సలహా యివ్వగానే భార్గవికి కోపం వచ్చింది. "నీకు చూసుకోవడం పడదంటే చెప్పు. నేనే చూసుకుంటాను".

"ఆ ముక్కు మీద కోపమే వద్దంటాను. నేను ఏమన్నానని కోపం, అయినా మీ అత్తగారు నీతో ఎలా వేగుతోందో ఏమో".

"అమ్మా ఇంకోసారి అలా అనకు. ప్లీజ్ ఆయన చెవిన పడితే బాగుండదు."

ఆ రోజంతా భార్గవి మూడీగా ఉండిపోయింది. అమ్మ చూడు ఎలా అందో, పాపం అత్తయ్య విసుక్కునే మనిషే అయినా మనవణ్ని కళ్లల్లో పెట్టుకుని చూసుకునేది. ఏడవనివ్వదు. ఒక్కమాట అననివ్వదు. బాబు ఏడిస్తే ఆవిడ తట్టుకోలేదు. బాబు విషయంలో బాగా ఓపిక ఆవిడకి. ఆవిడ మాటల ధోరణి అంతేగాని, క్షణంలో అన్నీ మరిచిపోయి మాట్లాడుతుంది. తనే కాస్త బెట్టుగా ఉంటుంది. ఇంతకీ అమ్మకి ఓపిక ఎక్కువని అంటారంతా, అలాటి అమ్మ విసుక్కుంటోంది. పిల్లల్ని చూసుకోవడం కూడా ఓ సాధన లాంటిదే సుమా.

"భార్గవీ ఏలోకంలో ఉన్నావు" భుజం మీద చేయి వేస్తు అన్నాడు మురారి.

"ఏం లేదండీ. అత్తగారెళ్లి రెండు వారాలయ్యింది. చాలా రోజులైనట్లుంది కదూ."

"ఉండదా మరి అందునా నీకు దెబ్బలాడటానికి ఎవరూ లేరుగా అమ్మని ఏదో అనంది తెల్లారదే నీకు" ఆట పట్టిస్తూ అన్నాడు మురారి.

"ఎందుకండి అలా అంటారు?"

"లేకపోతే ఎన్నిసార్లు చెప్పాను. అత్తగార్ని అమ్మలా జూడక్కర్లేదు. కనీసం వయసుకయినా మర్యాద యివ్వు అని. పక్కింటి పిన్ని ఎదురింటి ఆంటీనో నీకో సలహా ఇస్తే నువ్వు ఎలా ఆదరిస్తావు. ఆపాటి గౌరవం మా అమ్మకి


# ప్రియదత్త పాఠకులకు విశేష కానుక

మీరు 'ప్రియదత్త' సచిత్ర వారపత్రిక అభిమానులా? మీ స్నేహితులు లేదా బంధువులకు 'ప్రియదత్త' పంపాలని భావిస్తున్నారా!

అయితే మేము మీకందిస్తున్నాము ఓ సువర్ణ అవకాశం.

కేవలం మీ మిత్రునికి 20 వారాలు, కాపీ రూ.5/- చొప్పున పోస్టేజితోసహా అందజేస్తాము.

మీరు చేయవలసిందల్లా 'ఆంధ్ర ప్రచురణ ప్రైవేట్ లిమిటెడ్, చెన్నయ్' పేరున రూ.100/- డి.డి.గానీ, లేదా ఎం.ఓ.గానీ పంపండి. మీరు పంపిన ఎం.ఓ. లేదా డి.డి. మాకు అందగానే, మీరు సూచించిన మీ మిత్రులకు 'ప్రియదత్త' ను అందిస్తాము.

## ఈ అవకాశం మార్చి 31, 2004 వరకు మాత్రమే

మీరు ఎవరికైతే పత్రికను పంపదలచారో వారి పూర్తి పేరు, చిరునామాను ఈ క్రింద ఇచ్చిన కూపన్‌లో నింపి 'ఆంధ్ర ప్రచురణ ప్రైవేట్ లిమిటెడ్, 103/1 లజ్ చర్చ్ రోడ్, మైలాపూర్, చెన్నయ్ - 600 004' కు పంపండి.

వారానికి 5 మందికి చొప్పున నాలుగు వారాలు పంపమన్నా మాకు అభ్యంతరం లేదు. దూరప్రాంతాలలో (ఇండియాలో ఎక్కడైనా) వున్న మీ బంధుమిత్రులకు సాహితీ కుసుమంగా అందించవచ్చు.

నేడే ప్రయత్నించి చూడండి.

- సర్క్యులేషన్ మేనేజర్

### ప్రియదత్తను అందుకునే వారి చిరునామా

పేరు : ..............................

చిరునామా : ..............................

..............................

..............................

పిన్‌కోడ్ : ..............................

ఇవ్వరాదా అదే సలహా ఇచ్చినప్పుడు. ముఖం మాడ్చుకున్నావు. మూడో మనిషికిచ్చే విలువ మా అమ్మకివ్వలేవా... మా అమ్మ గుణము అంతే. కాదనను. రెండు చేతులు కలిస్తేగా చప్పట్లు, పైగా చదువుకున్నదానివి. కాస్త ఆలోచించి నడుచుకోవచ్చుగా, ఒక్క మాట చెప్పనా, మీ ఇంట్లో మాత్రం గొడవలు రావా, మీ వదిన జూడు ఎంతలా అడ్జస్టు అయిపోయి అందరితో కలిసిపోతుంది. మనస్తాపాలు వచ్చినా పైకి కనపడనివ్వక జాగ్రత్త పడుతుంది. నువ్వేమో, ఇక్కడ జరిగే ప్రతి చిన్న విషయం అక్కడ చెప్పి, నిన్ను నువ్వే చులకన చేసుకుంటున్నావు. ఏదో ఆవేశంతో మా అమ్మ అన్న మాటల్ని సీరియస్‌గా తీసుకుని రాద్ధాంతం చేస్తావు. మా అమ్మ కోపం క్షణికమే. ఏమన్నా అంటే అమ్మకి సపోర్టు అంటూ దెప్పి పొడుస్తావు. అయినా చెవుటి వాడి ముందు శంఖం ఊదినట్లు నే చెప్పడం దండుగ, పద, ఆకలి వేస్తుంది, వడ్డించు" లేచాడు మురారి. అన్యమనస్కంగా లేచింది భార్గవి.

* * *

ఎంతో ఆశపడి పట్టులంగా, చెయిన్ కొనిస్తే, "డిజైను బాగాలేదు, ఓల్డ్ మోడల్, అయినా పట్టులంగా ఏంటమ్మా, మరీ ఛాదస్తంగానూ, డబ్బు ఇచ్చి ఉంటే, బ్యాంక్‌లో దాని పేరు మీద వేసే వాళ్ళం." అని కూతురు సీత అనగానే లలిత మనసు చివుక్కుమంది.

పాపం, భార్గవి ఏరి కోరి కొన్నది. ఒక్క మాటలో తీసిపారేసింది. ఇది తెలిస్తే భార్గవి తాచుపాములా బుసలు కొట్టదా. తను చులకనైపోదు. మనవరాలు మరీను, "నో అమ్మమ్మ నాకేం నచ్చలేదు. ఈ లంగా వోణీ వేసుకోనని" మారాం చేసింది. పాపం అల్లుడు సమాధాన పరిచి ఫంక్షన్ రోజు కూర్చోబెట్టాడు.


ఇక్కడికి వచ్చి రెండు వారాలైంది. బాబు ఏం చేస్తున్నాడో ఏమో. వాడికి అన్నీ వేళకీ సరిగా పెట్టాలి. భార్గవి ఒక్కతే ఏం చేస్తోందో ఏమో. ఫోను చేద్దామంటే కుదరదే. రాత్రిళ్ళు ఫోను చేస్తారు. వాళ్ళే మాట్లాడి "అమ్మ బాగుందిరా. ఇంకొన్నాళ్ళు ఇక్కడే ఉండనీరా, కాస్త మార్పుగా ఉంటుంది" అంటుంది కూతురు. ఏదో అపుడపుడు ఫోను యిచ్చి, తనని మాట్లాడమంటారు. "హలో ఎలా ఉన్నావురా, బాబు, భార్గవి ఎలా ఉన్నారు?" అని అడిగే లోపు, "త్వరగా మాట్లాడి పెట్టవే" అంటుంది. ఎంతైనా కొడుకింట్లో ఉన్న స్వతంత్రంగా కూతురింట్లో ఉంటుందా. ఏమిటో కూతురు పడి ఛస్తుందన్నమాట నిజమే అయినా, కూతురు కూతురే సుమా!

మనవరాలికి ఎపుడు చూసినా, కేకులు, ఐస్‌క్రీములు, స్వీట్లు ఇచ్చి పదేళ్లకే పెద్దమనిషయ్యేటట్లు చేసారు. అదేం చిరుతిళ్లో బాబు, ఫ్రిజ్ నిండా రకరకాల ప్యాకెట్లు. వంట చేయడం తక్కువ. అన్నీ కొనుక్కు రావడమే. అదేమంటే ఇద్దరం ఉదయం వెళ్ళి రాత్రి వస్తాము. ఈ ఢిల్లీ చలిలో లేవడమే కష్టం. పైగా అన్నీ చేసుకు వెళ్లేది కష్టమే మరి. ఫాస్ట్‌ఫుడ్స్, కేంటీన్లు ఉండనే ఉన్నాయిగా. తక్కువ ధరలో అన్నీ దొరుకుతాయి.

పిల్లలకీ ఆ క్లాసులు, ఈ క్లాసులు అంటూ అన్నిట్లో చేర్పించారు. ఆరు గంటలకి అమ్మ నాన్నలతో వస్తారు. చిన్న పిల్లలకిప్పట్నుంచే ఈ క్లాసులేంటీ అంటే "నాలుగింటికే వచ్చి ఏం చేస్తారు, ఇపుడైతే నువ్వు ఉన్నావు, ఆ తర్వాత ఏం చేయను, శ్వేతని చూశావుగా, పదేళ్ల పిల్లలా ఉందా, వయసుమించిన ఎదుగుదల, అందుకే ఈ ఏర్పాట్లు" అనేసింది సీత. నోరు మూసుకోక తప్పలేదు లలితకి.

ఈ ఢిల్లీ వాతావరణం పడటం లేదు సుమా. త్వరగా హైదరాబాదు వెళ్ళిపోతే బాగుండు. అడిగితే నాకంటే నీకు తమ్ముడే ఎక్కువ. ఎంతైనా నీకు కొడుకే ముఖ్యం. నేను కాదు" అంటూ కూతురు రాగాలు తీస్తుంది. ఎటు చెప్పలేని సందిగ్ధావస్థ లలితది.

మురారి ఎపుడూ అనేవాడు "ఆ ఎదురింటి ఆంటీ తన కోడలి గురించి చెప్పినప్పుడు నువ్వేమన్నావు. పాపం, అలా అనకండి. తనూ ఓ ఆడకూతురే కదా, చదువుకుంది, ఉద్యోగం చేస్తోంది. మనమే సర్దుకుపోవాలి. ఈ కాలపు పిల్లలు అటుయిటుగా ఉంటారు. మనమే



## హాటు దృశ్యాలు!

ఉన్న సౌందర్య సంపదను మొహంమాటం లేకుండా కనువిందు చేసే నటి నేతన్యాసింగ్ 'తుమ్' సినిమాలో హాటు హాటు దృశ్యాల్లో కనిపించబోతోంది. 21యేళ్ళ ఈ అమ్మడు వచ్చింది మోడలింగ్ రంగం నుంచే అయినా, వచ్చిన తొలినాళ్ళలోనే తన తెలివి తేటలతో సీనియర్ నటీమణులకు సైతం ముచ్చెమటలు పోయించేస్తోంది. సీనియర్ నాయికలను సైతం తీసేసి నిర్మాతలు ఈమెకే అవకాశమిస్తుండడమే దానికి కారణం. తన తెలివితేటలతో తోటి నటీమణులని, శరీరపు ఒంపుసొంపుల్తో థియేటర్లోని ప్రేక్షకులనీ ముచ్చెమటలు పోయిస్తున్న ఈ భామకి మంచి భవిష్యత్తే ఉందన్నది సినీ విమర్శకుల అంచనా!



చదవండి! చదివించండి!!

ఆటవిడుపు

పిల్లల సచిత్ర మాస పత్రిక

మార్చి 2004 సంచిక

విజ్ఞాన వినోదాల విపంచిక

# ఆడవాళ్లూ మీకు జోహార్లు



కారాని కమల

## సాహసం చేసిన ఢింబకి

ఈ కాలం స్త్రీలు అన్ని అధికారాలు చేపట్టగల అర్హతని సంపాదించుకుంటున్నారు. ప్రపంచం చేత సెహబాష్ అనిపించుకుంటున్నారు. అటువంటి వారిలో కెప్టెన్ యోగిని మోడి సాహస వనితగా ప్రపంచం చేత నీరాజనాలు అందుకొంటోంది. 27 ఏళ్ళ వయసులో మైక్రోలైట్ యుద్ధ విమానంలో ఎక్కువ దూరం ప్రయాణించిన తొలి భారతీయ మహిళ ఆమె. గుజరాత్ నుంచి భారత సైన్యంలో ఒక కమిషన్ అధికారిగా విధులు చేపట్టిన తొలి మహిళ కూడా ఆమె. హార్స్ రైడింగ్, రైఫిల్ షూటింగ్, మార్షల్ ఆర్ట్స్‌లో నిష్ణాతురాలు. ఎమ్మెస్సీ ఆఖరి సంవత్సరంలో ఉండగానే ఆర్మీలో చేరటానికి కావలసిన అర్హత అన్నీ సంపాదించుకుంది. చివరికి ఆర్మీ అధికారుల ఇంటర్వ్యూలో నెగ్గి ఆర్మీలో చేరింది. ఆరు



నెలల శిక్షణ నిమిత్తం మద్రాసులోని ఆఫీసర్స్ ట్రైనింగ్ అకాడమీకి వెళ్ళింది. ఆ తరువాత మద్రాసులోనే వున్న కాంపోజిట్ ఫుడ్ లేబరేటరీలో లెఫ్టినెంట్‌గా తొలి ఉద్యోగాన్ని చేపట్టిందామె. ఆ తరువాత బరేలిలో యంగ్ ఆఫీసర్స్ కోర్సును పూర్తిచేసిన ఆమెకి ఢిల్లీలోని సి.ఎఫ్.ఎల్‌లో ఉద్యోగం లభించింది. ఆమె జీవితంలో మైక్రోలైట్ ఆకాశయానం అక్కడే సంభవించింది. సైన్యానికి ఇచ్చే శిక్షణలో సాహసకృత్యాలు కూడా చాలా ప్రాముఖ్యం వున్న ఒక భాగం. ఏరోనాటికల్ సెంటర్‌లో మైక్రోలైట్ ఫ్లయింగ్ కోర్స్ పూర్తి చేసింది యోగిని. ఇంతదాకా కొన్ని వందల గంటల మైక్రోలైట్ ఆకాశయానం చేసి వుంటుంది ఆమె. సామర్థ్యం విషయంలో పురుషులకంటె స్త్రీలు దిగువన ఉన్నారన్న నానుడిని యోగిని పటాపంచలు చేసింది. ఒకసారి జబల్పూరు నుంచి బెంగుళూరు వరకు 13 ప్రాంతాల్ని మైక్రోలైట్ విమానంపై చుట్టాల్సిన పని పడింది. సీనియర్ అధికారులు ఆ పనిని యోగిని చేయలేదేమో అని సందేహించారు. కాని ఆమె శిక్షకుడు అయిన కెప్టెన్ సందీప్ సిన్హా ఆమె తరపున నమ్మకం ఉంచారు. సందీప్ గారి నమ్మకాని వమ్ము చెయ్యకుండా 13 ప్రాంతాల్ని మైక్రోలైట్ విమానంపై చుట్టి విజయవంతంగా తనకి అప్పగించిన బాధ్యతని సాధించుకొని వచ్చింది. సాహసవనితగా కీర్తికెక్కింది కెప్టెన్ యోగిని మోడి. *

జాగ్రత్తపడుతూ మన మర్యాద కాపాడుకోవాలి అని మంచిగా బుద్ధి చెప్పావు. కాని భార్గవి విషయంలో నీ మంచితనాన్ని కాపాడుకోనంటున్నావు. కూతురిగా చూడనక్కరలేదు. ఓ ఇంటి ఆడపడుచుగా చూడవచ్చుగా. ఇద్దరికిద్దరూ ఆవేశపరులే. దెబ్బలాడుకుంటారు. నేను నా భార్యని వెనకేసుకు రావడంలేదు. "ఈగో" వల్లనే మీ ఆడవాళ్లు కలిసిపోలేక సతమతమవుతూ, మధ్యలో మమ్మల్ని యిరికిస్తున్నారు. మాటలు తగ్గిస్తే అన్ని సర్దుకుపోతాయి. మాటా మాటా పెరగడంవల్లే కదా వాదనలు, బాగా ఆలోచించు. నీ మనసు నాకు తెలుసు. అది చాలదా చెప్పమ్మా" అని వాడన్నట్లు దెబ్బలాటకి కారణం "ఈగో"నే మురారి ఇద్దరికీ సొంతమని తెలిసినా, తన మాటే నెగ్గాలి అనే పంతాలవల్లే వాదనలు. తను పెద్దది మురారి చెప్పినట్లు కాస్త ఓ మెట్టు దిగి మాటలు తగ్గిస్తే సమస్యలు రావు. చిన్నవాళ్లకి మార్గదర్శకంగా ఉండాలి కాని ఆటంకంగా ఉండరాదు సుమా, కూతురింట్లో ఎవరి ఇష్టం వచ్చినట్లు వాళ్ళు ఉంటారు. ఒకరితో ఒకరు మాట్లాడుకోవడం తప్పవే. అందుకే ఇల్లు ఎపుడూ నిశ్శబ్దంగా ఉంటుంది. త్వరగా హైదరాబాదు వెళితే బాగుండును. భార్గవితో కీచులాటలో కూడా ఓ థ్రిల్ ఉంది సుమా. బాబుని చూడాలని ఉంది. వాడి ముద్దు మాటలు వినాలని ఉంది. లలిత ఆడ మనసు పరిపరివిధాలా కొట్టుమిట్టాడుతోంది.

* * *

అమ్మా తమ్ముడు ఫోను చేశాడు. ఆఫీసు పని మీద కలకత్తా వెళ్లాలిట. నిన్ను పంపమన్నాడు. భార్గవి ఒంటరిగా బాబుతో ఉండాలిగా, తోడు కోసం, ఆయనతో చెప్తాను. టికెట్ కొంటానన్నారు. సరేనా, పాపం భార్గవి ఏం అవస్థ పడుతుందో ఏమో, వెళ్లిరా" కూతురు సీత అనగానే 'హమ్మయ్య! భగవంతుడే దారి చూపాడు' అని మనసులో సంతోషపడిపోయింది లలిత.

లలిత మనోవేగంతో పోటీ పడలేక రైలు సాగుతోంది.

* * *

అత్తయ్య వచ్చేస్తుంది. ఇక మీదట అత్తయ్యతో అనవసరంగా ప్రతి చిన్న విషయానికి దెబ్బలాడరాదు. తన భర్త ఇద్దరికీ సొంతమే. పాపం ఏం చేసినా మెచ్చుకుంటూ తిన్నారు ఇన్నాళ్లు. అత్తయ్య రకరకాలు చేసి పెట్టేది. ముఖ్యంగా బాబుని కళ్లల్లో పెట్టుకు చూసుకుంటుంది. బామ్మ మీద బెంగతో చిన్నబోయాడు కూడ వాడు.

అత్తయ్య మాటల ధోరణే అంత. మనసులో ఏం ఉంచుకోదు. కుండబ్రద్దలు కొట్టేలా మాట్లాడే రకం, తనూ అలాంటిదే కాబట్టి, ఈ సమస్యలు తనకి 'ఈగో' ప్రాబ్లమే. తనమాటే నెగ్గాలి అని. మగవాడి జీవితంలో తల్లి, భార్య ఇద్దరూ సమానమే. తల్లితో ప్రారంభమయిన జీవితం భార్యతో ముడిపడిపోతుంది. నిజం చెప్పాలంటే ఆవిడ లేకుండా బోరుగా ఉంది. ఆయన ఎగతాళి చేసినట్లు, "తన నోటిక తాళం వేసినట్లుంది. ఛీ, ఇకమీదట మాటలు తగ్గించాలి ఆయన చెప్పినట్లు. రేపు ఆఫీసుకి సెలవు పెట్టాలి. భార్గవి మనసు లలిత రాక కోసం పరితపించసాగింది.

"రేపు సెలవు పెడతారా స్టేషన్‌కి వెళ్లాలిగా".

"సెలవా ఎందుకు, పర్మిషన్ చాలు, అమ్మని ఇంట్లో దింపి భోంచేసి వెళ్లిపోతాను సరేనా?"

"సరే మీ ఇష్టం. అమ్మా, అమ్మా అంటూ కలవరిస్తారే, అందుకే అన్నాను" వెక్కిరింపుగా నవ్వుతూ అంది భార్గవి.

"ఏం, వచ్చీరాగానే నువ్వే అమ్మని పిలిపించడానికి ఈ సలహా ఇచ్చావని తెలిస్తే! అంతే మీ ఇద్దరి మధ్యా నేనుండలేను బాబు, అమ్మ ఒకటి చెప్పగా, నువ్వు వేరోలా రియాక్ట్ అవడం."

"అదీ చూద్దురుగాని చాలా రోజులైందిగా" నవ్వింది భార్గవి.

ఇద్దర్నీ తలచుకుని నారీ నారీ నడుమ మురారిలా స్తంభించి నిలబడిపోయాడు మురారి. ★